క్లుప్తంగా

లక్ష్మీవేంకటేశ్వరస్వామికి చక్రస్నానం



స్వామికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దశవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు కోనేరులో అర్చకులు చక్రస్నానం చేయించారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకీలో ఊరేగించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కదిరి అర్బన్: మండలంలోని కేఎస్ పాళెం, కుమ్మరవాండ్ల పల్లి పోలింగ్‌కేంద్రాలను శుక్రవారం ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలో వసతులపై రెవెన్యూ, విద్యాశాఖాధికారులతో మాట్లాడారు. లైటింగ్, ఫ్యాన్లు తదితర సౌకర్యాలను సత్వరం ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

పుట్టపర్తి టౌన్: పెడపల్లి, కొట్లపల్లిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వేణుగోపాల్ పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులపై సిబ్బందితో చర్చించారు. వీఆర్‌ఓలు నాగరాజురావ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

కదిరి అర్బన్: మున్సిపల్‌పరిధిలోని 34వ వార్డులో వైఎస్సార్‌సీపీ నేత ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన 30 టీడీపీ కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ప్రసాద్, డ్రైవర్ శీనూ, హైదరాబాద్ వెంకటేష్,కొట్టం శ్రీనా, ఫాతిమా, ఓబులేసు, నరసింహులు, సురేష్, రమేష్, వెంకటరమణ, పోతులయ్య,జోగేంద్ర, ఉపేంద్ర ఉన్నారు.

మంచి జరిగింటేనే ఓటేయండి

కదిరి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పినట్లు మీకు మంచి జరిగింటేనే మరోసారి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం వారు మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డితో కలిసి పట్టణంలోని 7వ వార్డులో కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నాలుగున్నరేళ్ల పాలనలో కులం, మతం, పార్టీ చూడకుండా సంక్షేమ పథకాలు అందించారని వారు పేర్కొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



నాయకులతో మాట్లాడుతున్న బోయ శాంతమ్మ

ఓడీచెరువు: జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త బోయ శాంతమ్మ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె ఎమ్మెల్యే తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డితో కలిసి జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి గృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకుడు జగనన్న చేసిన మేలును, నవరత్నాల కలిగిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి , కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, నాయకులు కుర్లి నరిసిరెడ్డి, రంగారెడ్డి, హనుమంతరెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

తలుపుల: కాయలపల్లిలో మద్యం విక్రేత వెంకట మల్లయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

బాధితుడికి ఆర్థికసాయం

ఓడీచెరువు: అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్సీ–98 ఉపాధ్యాయుడు నేలకోటప్పకు తోటి ఉపాధ్యాయులు అండగా నిలిచారు. శుక్రవారం నేలకోటప్పకు ఉపాధ్యాయులు రూ.1.12 లక్షలు, ఎంటీఎస్ ఉపాధ్యాయులు రూ.63 వేలు అందజేశారు. ఎంఈఓలు సురేష్, రమణఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా..

- గుండువారిపల్లి పంచాయతీకి మహర్దశ
- అన్ని గ్రామాలకూ సీసీరోడ్లు
- సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలు పూర్తి
- పథకాల ద్వారా 5,045 మందికి రూ 17.08 కోట్ల పంపిణీ

పంచాయతీలో డీబీటీ లబ్ధిదారుల వివరాలు..

పథకం	లబ్ధిదారులు	నిధులు (రూపాయల్లో)
అమ్మ ఒడి	183	81,13,332
విద్యాదీవెన	151	47,29,127
వసతి దీవెన	106	18,69,630
రైతుభరోసా	501	2,57,62,000
ఉచితపంటల బీమా	412	57,95,012
సున్నావడ్డీ రుణాలు	354	10,65,280
పింఛన్ కానుక	417	3,98,05,250
చేయూత	162	71,43,750
ఆసరా	282	98,48,892
సున్నావడ్డీ ఎస్‌హెచ్‌జీ	393	23,39,970
కోవిడ్ సాయం	584	5,84,000
మొత్తం	3,545	17,13,47,243



గుండువారిపల్లిలో నిర్మించిన సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లినిక్ భవనాలు

ఊరు మారింది

అమడగూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చెందిన పంచాయతీల్లో గుండువారిపల్లి నిలుస్తోంది. 2019 ఎన్నికలకు ముందు పంచాయతీలో ఎక్కడా సీసీరోడ్లు కనపడేవి కావు. గ్రామస్తులు కూడా ఉపాధి పనులు చేసుకుంటూ, మరికొంత మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగించేవారు. ఎన్నికలకు ముందు వరుసగా ఐదేళ్ల పాటు వర్షాలు కురవక భూగర్భ జలాలు ఇంకిపోయి పదుల సంఖ్యలో భూములున్న రైతుల బతుకుతెరువు కూడా భారంగా ఉండేది. అయితే 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ రూపురేఖలే మారిపోయాయనడానికి ఎన్నో నిదర్శనాలు కనపడుతున్నాయి. పంచాయతీ పరిధిలోని మామిడిమాకులపల్లి, సోలుకుంట్లపల్లి, కొళిమిర్లాళ్లపల్లి, గాజులపల్లికి ప్రధాన రోడ్డు నుంచి రూ.2 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించారు. గ్రామంలో రూ.90 లక్షలతో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించారు. గ్రామ సచివాలయంలో 8 మంది ఉద్యోగులతో పాటు గ్రామ వలంటీర్లు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను నేరుగా ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందుతున్నాయి. గ్రామంలోని యూపీ పాఠశాలలో నాడు–నేడు కింద మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చారు.

సంక్షేమ పథకాలతో భారీగా లబ్ధి

కాపునేస్తం, ఈబీసీ నేస్తం, ఇన్‌పుట్ సబ్సిడీ, కల్యాణమస్తు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, హౌసింగ్, వైఎస్సార్ బీమా, వాహనమిత్ర, నేతన్న నేస్తం, చేదోడు, జగనన్న తోడు పథకాల కింద ప్రత్యక్షంగా డీబీటీ కింద 289 మందికి రూ.1,08,84,326 అందజేశారు. అదేవిధంగా పరోక్షంగా నాన్ డీబీటీ కింద ఇంటిస్థలాలు, విద్యాకానుక, ట్యాబ్‌లు, జగనన్న తోడు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, ఇంటింటికీ రేషన్ పథకాల ద్వారా 1,211 మందికి రూ 5,28,17,106 నిధులను అందజేశారు. మొత్తంగా గుండువారిపల్లి గ్రామ పరిధిలో 5,045 మందికి వివిధ పథకాల ద్వారా రూ 17,07,57,675 నిధులను పంపిణీ చేశారు.

రెండు పింఛన్లు ఇస్తున్నారు



మా ఇంట్లో ఒకరికి దివ్యాంగ, మరొకటి వృద్ధాప్య పింఛను ఇస్తున్నారు. 2019 నుంచి వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి ఇచ్చి వెళ్తున్నారు. పింఛనే కాదు మా ఇంటికి ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకమైనా మాకు తెలియజేసి అందిస్తున్నారు. ఒక కుటుంబానికి వివిధ పథకాలను అమలు చేస్తూ ఇంత అండగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదు.

షాహీ బీ, గుండువారిపల్లి

రూ.4 లక్షలకు పైగా లబ్ధి



జగన్ వచ్చిన తర్వాత మా కుటుంబానికి ఇప్పటివరకూ రూ.4 లక్షలకు పైగా లబ్ధి చేకూరింది. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.2.50 లక్షలు మాకు వర్తించింది. ఈ విషయాన్ని మేము ఎప్పటికీ మర్చిపోలేం. ఇంకా సున్నావడ్డీ, ఆసరా, రైతుభరోసా, అమ్మ ఒడి, క్రాప్ రుణాలకు సున్నావడ్డీ పథకాల ద్వారా మాకు డబ్బులు వస్తున్నాయి. నాలాంటి ఎంతో మంది పేదలకు జగనన్న తోడుగా ఉంటున్నాడు.

– లక్ష్మీదేవి, సోలుకుంట్ల

జగనన్నతోనే సంక్షేమ పాలన



రెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి అన్నారు. రెడ్డిపల్లిలో శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా దుద్దుకుంట అపర్ణారెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లాను సాధించుకోవడమే గాక గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు మరో రెండు నాలుగు వరుసల రోడ్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో పేదలకు 25 వేల పక్కాగృహాలు మంజూరు చేశారన్నారు. సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ రఘునాథరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, పార్టీ మండల పరిశీలకులు నాగమల్లారెడ్డి, ఉప సర్పంచ్ బి. గంగిరెడ్డి, నాయకులు కే. చంద్రశేఖర్, బాబావలీ, సచివాలయ కన్వీనర్ షరీఫ్, యర్ర సూరి, హరినాథరెడ్డి, చక్రి, పోలే మహేశ్వరరెడ్డి, పోలే వీరా, డీలర్ రవీ, ఈరాతి చంద్రశేఖర్, బాలు, షాను, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే గర్వ కారణం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డితో ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన వలంటీర్లు

ధర్మవరం: ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే గర్వకారణమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్‌యార్డులో నియోజకవర్గంలోని 1,534 మంది వలంటీర్లకు రూ.2.35 కోట్ల ప్రోత్సాహక నగదుతో పాటు అవార్డు, మెడల్‌తో ఎమ్మెల్యే కేతిరెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామస్వరాజ్యానికి ప్రతీకగా రాష్ట్రంలో ప్రతి 2వేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల ముంగింటకే వలంటీర్లతో సేవలందిస్తున్నారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో వలంటీర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. వలంటీర్లు పేదలకు ప్రభుత్వ పథకాలను అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న నవరత్నాలతో పాటు వివిధ పథకాల ద్వారా రూ.2.50 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా ప్రజలకు అందించగలిగారంటే వలంటీర్, సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమైందన్నారు.

వలంటీర్ వ్యవస్థను ఎగతాళి చేసిన బాబు..

వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన తొలినాళ్లలో ప్రతిపక్ష నేత హోదాలో చంద్రబాబు ఎగతాళి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత ఈ వ్యవస్థను దేశంలోని ఇతర రాష్ట్రాలు సైతం పొగుడుతూ తాము సైతం కొనసాగిస్తామని చెప్పడం వ్యవస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో పచ్చ కండువా కప్పుకుంటేనే పథకం పేదలకు అందిస్తామని వేధించే వారన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ కార్యకర్తలను పెట్టి ప్రతి పథకానికి లంచం వసూలు చేసిన దయనీయమైన రోజులు టీడీపీ ప్రభుత్వంలో ఉండేవన్నారు. ఒక ఐఏఎస్ అధికారి కూడా జన్మభూమి కమిటీ సభ్యుడు సంతకం చేస్తేనే గాని పింఛన్ మంజూరు చేసేవారు కాదన్నారు. అందుకే బాబు విధానాలపై ప్రజలు తిరగబడి జగనన్నకు గత ఎన్నికల్లో 151 సీట్లతో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారన్నారు. జగనన్న ఇప్పటికి 125 సార్లు బటన్‌నొక్కి పేదలకు సాయం అందించారని మనం అందరం కలసి రెండు బటన్లు నొక్కి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సినా ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, బత్తలపల్లి, తాడిమర్రి ఎంపీపీలు బగ్గిరి త్రివేణి, పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఎంపీడీవోలు మమత, శివనాగప్రసాద్, మణిమంజరి, నాగేశాచలరెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు మాసపల్లిసాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్లు ఇందుకూరు నారాయణరెడ్డి, గుమ్మళ్లకుంట జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం



వలంటీర్లకు పురస్కారాలు అందిస్తున్న సమన్వయకర్తలు మక్బూల్ అహమ్మద్, బోయ శాంతమ్మ

నల్లచెరువు: ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయర్త బోయ శాంతమ్మ, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గీతామందిరంలో ఎంపీడీఓ రాణెమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం జగనన్న వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కరోనా సమయంలో ప్రతి వలంటీర్ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల కోసం సైనికుల్లా పని చేశారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో వలంటీర్లంతా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు.

సూపర్ సిక్స్ హామీలు బూటకం

టీడీపీ నాయకులు వచ్చే ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టేందు ప్రయత్నిస్తారని శాంతమ్మ, మక్బూల్ అహమ్మద్ పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు ఒక బూటకమన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సర్పంచ్ పంచరత్నమ్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, యూసుఫ్, గంగాదేవి, ఎంపీటీసీలు సుమియా, లక్ష్మిదేవి, భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, షెక్షావలి ఖాన్, శ్రీధర్‌రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, పెద్ద మౌళాలి, శ్రీకంఠరెడ్డి, బావాఖాన్, లక్ష్మీపతి యాదవ్, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, రఫి,రామాంజనేయులు, సమీవుల్లా, నజీర్, సూర్యశేఖర్‌రెడ్డి, రాంకిషోర్‌రెడ్డి, జిలాన్, కరీం, జబీవుల్లా, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు, వలంటీర్లే స్టార్ క్యాంపెయినర్లు

కదిరి అర్బన్: రాబోవు ఎన్నికల్లో ప్రజలు, వలంటీర్లే తమ స్టార్ క్యాంపెయినర్లని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సమన్వయకర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేర్చుతున్న వలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. వాలంటీర్ల సేవలకు తగిన ప్రతిఫలం రాబోవు కాలంలో ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, నేతలు పరికి సాదిక్, వజ్ర భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ షబ్బీర్ పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు వరం

తాడిమర్రి: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని పీహెచ్‌సీ వైద్యాధికారులు ఏ.గోవర్ధన్ నాయుడు, హరిత పేర్కొన్నారు. చిన్నచిగుళ్లరేవులో శుక్రవారం వారు జనరల్ ఫిజీషియన్ వినోద్‌కుమార్, గైనకాలజిస్టు కిశోరిరెడ్డి, ఆప్తాలమిక్ అధికారి సికందర్, వైద్య సిబ్బందితో కలసి 313 మందికి వైద్య పరీక్షలు చేసి, ముగ్గురిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అనంతరం వారు వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ హేమలతదేవి పాల్గొన్నారు.

బత్తలపల్లి: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ చేపట్టినట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఈఓఆర్డీ దివాకర్ పేర్కొన్నారు. శుక్రవారం అప్పరాచెరువు గ్రామ సచివాలయం వద్ద సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు గంగిరెడ్డి, రామకృష్ణ, స్పెషలిస్టు డాక్టర్లు రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీఎస్‌డీటీ శారద, నాయకులు సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి అలువేలుమంగమ్మ, సీహెచ్‌ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నచిగుళ్లరేవులో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి గోవర్ధన్‌నాయుడు

తలుపుల: పులిగుండ్లపల్లి సచివాలయ ఆవరణలో సర్పంచ్‌లు సుగుణమ్మ, శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు 412 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సెల్వియా శిబిరాన్ని సందర్శించారు. వైద్యాధికారిని అశ్రిత, స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

నల్లచెరువు: పి.కొత్తల్లిలో శుక్రవారం డాక్టర్ కల్పనారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 373 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి సత్కారం



ఎమ్మెల్యే కేతిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

ధర్మవరం: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు చింతా భాస్కర్‌రెడ్డి, నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో సత్కరించారు. నూతన కమిటీలో స్థానం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ యువజన విభాగం నేతలు సమష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు రెడ్డి వారి రాజశేఖర్‌రెడ్డి, రవితేజారెడ్డి, కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధితుడికి ఆర్థికసాయం

ఎన్పీ కుంట: గొకనపేట గ్రామానికి చెందిన కె.వెంకటేష్ అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీ.ఎస్.మక్బూల్ అహమ్మద్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక సర్పంచ్ రామాంజులురెడ్డి, ఉపసర్పంచ్ హిదాయతుల్లా, నాయకులు మాధవరెడ్డి చేతుల మీదుగా రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

రేపు 'ఆత్మీయ సమావేశం'

ఎన్పీకుంట: వెలిచలమలలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన బోరెడ్డి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశానికి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, ఎమ్మెల్సీ మంగమ్మ హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

మల్లన్న స్వామి దేవాలయంలో చోరీ

కనగానపల్లి: కుర్లపల్లిలోని మల్లన్న స్వామి ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని రెండు హుండీలను పగలగొట్టిన దుండగులు.. నగదు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

శివమాలధారులకు ముస్లిం అన్నదానం

బత్తలపల్లి: స్థానిక లలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వర ఆలయంలో శివ మాలధారులకు బత్తలపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత నడిమింటి షేక్షావలి అన్నదానం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయంలో పూజల అనంతరం 250 మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బొమ్మన్‌సాబ్, షేక్షావలి, చోటు, గురుస్వామి రామాంజనేయులు, యోగానంద ఆచారీ, బిల్లే సూరీ, కమతం లక్ష్మీనారాయణ, బోరు శివయ్య, మాతంగి రాము, పోతలయ్య, సాకే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపొందాలని కోరుతూ పాదయాత్ర



మాట్లాడుతున్న గుర్రం శ్రీనివాసరెడ్డి

ధర్మవరం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపొందాలని కోరుతూ సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం నుంచి తాడిమర్రి మండలం చిల్లవారిపల్లె కాటికోటేశ్వర క్షేత్రం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో చందమూరి నారాయణరెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. శనివారం పట్టణంలోని శివానగర్ బచ్చునాగంపల్లి శివాలయం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఉడుముల రామచంద్ర, కౌన్సిలర్ గజ్జల శివ, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, ఆవుల పోతిరెడ్డి, చెన్నా ప్రసాద్, కాటా మారుతి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన రమాదేవి శుక్రవారం కుటుంబ కలహాలతో విషద్రావకం తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో మరో మహిళ..

పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన గాజుల వ్యాపారం చేసే పర్వీన్ శుక్రవారం అనారోగ్యంతో ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. చుట్టుపక్కలవారు గమనించి వెంటనే ఆమెను రక్షించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

తాడిమర్రి: రామాపురం సమీపంలో శుక్రవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.40,970 నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ నాగస్వామి తెలిపారు.

బాలికల హాస్టల్‌కు నీటి వసతి

పుట్టపర్తి రూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ వసతి గృహంలో తాగునీటి(ఆర్వో) వసతిని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థినులకు రోజూ ఆర్ వాటర్ సరఫరా చేస్తానని సత్యసాయి బాబా భక్తుడు రామ్మూర్తి తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్ పాల్గొన్నారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

ఓడీచెరువు: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 9 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజు నాయుడు తెలిపారు. ఓడీచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాలకు చెందిన వలంటీర్లను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పురస్కారాలతో సత్కరిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పుట్టపర్తి: పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం వలంటీర్లకు వందనం కార్యక్రమం జరగనుంది. ప్రజాప్రతినిధులు, బుక్కపట్నం,కొత్తచెరువు,పుట్టపర్తి మండలాల వలంటీర్లు హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి. ఇదిలా ఉండగా బుక్కపట్నం చెరువులోకి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శనివారం చేప పిల్లలను వదలనున్నట్లు చేపల సంఘం నేతలు తెలిపారు.